శామీర్‌పేటలో గజ్వేల్ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు. చిత్రంలో మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాదాసు శ్రీనివాస్ తదితరులు

రైతులను ఓదార్చే తీరిక లేదా?

- వడగండ్ల వానతో రైతులు నష్టపోయారు
- సాగునీరివ్వడం సర్కారుకు చాతకావట్లే
- సిద్దిపేటలో 150 కోట్లపనులు రద్దుచేశారు
- ఉద్దెర పథకాలతో కాంగ్రెస్ మోసం
- పార్టీ వీడిన వారిని మళ్లీ తీసుకోబోం
- గజ్వేల్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాజీమంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, మార్చి 30(నమస్తే తెలంగాణ ప్రతినిధి): వడగండ్ల వాన వచ్చి నష్టం జరిగితే రైతులను కలిసి ఓదార్చేందుకు సీఎం, మంత్రులకు తీరికలేకుండా పోయిందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశం శనివారం శామీర్‌పేటలోని అరణ్య అతిథిగృహంలో జరిగింది. మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ వచ్చీపోయే కరెంటుతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సాగునీరు ఇవ్వడం చేతకావడం లేదని విమర్శించారు. కొత్త పనులు మంజూరు చేయకపోగా, గతంలో మంజూరు చేసిన వాటిని రద్దుచేయడం ఈ సీఎంకే చెల్లిందని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లాలో రూ.150 కోట్ల విలువైన పనులు రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు అడిగేందుకు వచ్చిన వారిని ఎక్కడికక్కడ నిలదీయాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. రద్దుచేసిన పనులపై గ్రామాల్లో చర్చ పెట్టి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఇకపై ప్రాణం అడ్డుపెట్టి అయినా కార్యకర్తల వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. భూములు కబ్జాచేసిన వారు మాత్రమే పార్టీలు మారుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లలో ఎవరినీ వేధించలేదని, ఎవరికీ వీసమెత్తు అపకారం చేయలేదని పేర్కొన్నారు. కేసీఆర్ రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టారని, 50 ఏండ్లలో జరగని అభివృద్ధిని 10 ఏండ్లలో చేసి చూపించిన నేత కేసీఆర్ అని హరీశ్‌రావు ప్రశంసించారు.

కేకేకు ఏం తక్కువ చేశాం

'రాజ్యసభ సభ్యుడు కేశవరావుకు ఏం తక్కువ చేశాం. రాజ్యసభ పదవి ఇచ్చాం. ఆయన కుమార్తెకు హైదరాబాద్ మేయర్ పదవి, కుమారుడికి చైర్మన్ పదవులు ఇచ్చాం. కేసీఆర్ ఆయనకు ఎంత ప్రాముఖ్యం ఇచ్చారో మీ అందరికీ తెలుసు. కష్టకాలంలో పార్టీని విడిచిపెట్టిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి తీసుకోం. ఇది పార్టీలో తీసుకున్న నిర్ణయం. మనకు నష్టంచేసిన వారిని వదిలిపెట్టేది లేదు. లెక్కలు రాస్తున్నాం. వడ్డీతో సహా తీర్చుకుంటాం. ఓపిక పట్టండి. భవిష్యత్తు మనదే. మళ్లీ మనం అధికారంలోకి రావడం ఖాయం' అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఉద్దెర పథకాలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నిర్ణయాలతో పలు సంస్థలు దివాలా తీస్తున్నాయని ఆరోపించారు. ఆర్టీసీ, సివిల్ సప్లై తదితర సంస్థలు కూడా త్వరలోనే దివాలా తీయడం ఖాయమని జోస్యం చెప్పారు. 'ఆసరా పెన్షన్ రూ. 4 వేలు ఏమైంది? రైతుబంధు రూ. 15 వేలు ఏది? వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు ఎక్కడ? వడ్లకు బోనస్ ఏది?' అని ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలా ఉండెనో.. ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా ఉందో ప్రజలు ఒకసారి ఆలోచించాలని కోరారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

చెడ్డీగ్యాంగ్‌లా వలసల గ్యాంగ్

- కేకే, కడియం విలువలు వదిలేశారు
- కావ్యది కేసీఆర్‌ను విమర్శించే స్థాయా?
- పార్టీ మారితే రాళ్లతో కొట్టాలన్నారుగా
- రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఏం చెబుతారు?
- అవకాశమిస్తే వరంగల్ నుంచి పోటీ
- బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): చెడ్డీగ్యాంగ్ తరహాలో రాష్ట్రంలో వలసల గ్యాంగ్ ఒకటి తయారైందని, అధికారం ఎక్కడుంటే వారు అక్కడి వెళ్తుంటారని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. వయసులో పెద్దవారైన కేశవరావు, కడియం శ్రీహరి విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీలు మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేకే, కడియం వెంటిలేటర్‌పై ఉంటే కేసీఆర్ వారికి సంజీవని ఇచ్చి బతికించారని పేర్కొన్నారు. కడియం కారణంగానే వరంగల్ జిల్లాలో అరూరి రమేశ్, టీ రాజయ్య, పసునూరి దయాకర్ పార్టీ నుంచి వెళ్లిపోయారని, ఇప్పుడు ఆయనే వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజయ్య చేతిలో ఓటమి పాలై మూలన ఉన్న కడియం శ్రీహరికి కేసీఆర్ ఒక్క సీఎం పదవి తప్ప అని రకాల పదవులు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తప్పుబట్టే అర్హత కావ్యకు ఎక్కడుందని ప్రశ్నించారు. విలువలనేవి లేకుండా పవర్ బ్రోకర్లలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇన్నేళ్ల వారి అనుభవాన్ని స్వార్థం కోసం వాడుకున్నారని మండిపడ్డారు. తాము త్యాగాలు చేస్తే వారు భోగాలు అనుభవించారని పేర్కొన్నారు. ఊసరవెల్లి, పాముకంటే ప్రమాదకరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రాళ్లతో కొట్టినా పాపం లేదు

వయసు పెరిగిన ప్రతివారు తాను మేధావిని అనుకుంటే పొరపాటేనని కడియం, కేకేను ఉద్దేశించి ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కడియం లాంటి వారివల్ల దళిత జాతికి ఎలాంటి లాభం లేదన్న మందకృష్ణ వ్యాఖ్యలు నిజమని, ఇలాంటి వాళ్లను రాళ్లతో కొట్టినా పాపం లేదని అన్నారు. పార్టీ మారినవారిని రాళ్లతో కొట్టాలని, వారింటిముందు చావుడప్పు కొట్టాలని గతంలో వ్యాఖ్యానించిన రేవంత్‌రెడ్డి ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. పార్టీమారినవారు పదవులకు రాజీనామా చేయకుంటే ఇండ్లముందు చావుడప్పులు ఉంటాయని హెచ్చరించారు. తమ బిడ్డల రాజకీయ జీవితం కోసం ఇద్దరు నేతలు బుడ్డెరఖాన్‌లా మారారని విమర్శించారు. ఇలాంటి ద్రోహులు ఎక్కడ పోటీచేసినా ఉద్యమకారులు, నేతలు, కార్యకర్తలు వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తనకు అవకాశమిస్తే వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతానని ఎర్రోళ్ల పేర్కొన్నారు.

లోకం పోకడ

ఎండా కాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	43.01°c	22.0°c
రంగారెడ్డి	42.4°c	20.2°c
నిజామాబాద్	40.4°c	27.4°c
మెదక్	40.3°c	22.7°c
మహబూబ్‌నగర్	40.0°c	27.3°c
నల్లగొండ	40.0°c	24.2°c
హైదరాబాద్	39.4°c	26.2°c
ఖమ్మం	39.0°c	22.0°c
వరంగల్	39.0°c	25.0°c
కరీంనగర్	39.0°c	25.0°c

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:28 Yrs, 5'9", B.Tech, MS, USA, SWE, USA, 150 K P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి:27 Yrs, 5'7", SWE, Hyd, 30 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★కమ్మ:28 Yrs, 5'9", BE, Team Leader, Bangalore, 29 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777
★కాపు:29 Yrs, 6 Ft, B.Tech, MS, Sr. SWE, USA, 2 Cr. P/A, 30 Cr. ప్రాపర్టీ గల వరునికి India/Abroad వధువు కావలెను. 7207930999
★ముదిరాజ్: 27 Yrs, 5'11", B.Tech, Associate Manager, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★పద్మశాలి:30 Yrs, 6 Ft, M.Tech, SWE, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★హిందూ-మాల:28 Yrs, 5'8", B.Tech, Civil Engineer, Hyd, 70,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★మాదిగ:31 Yrs, 6 Ft, B.Tech, IIT, MBA, Asst. Manager, Central Govt. Emp. గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★CASTE NO BAR: 36 Yrs, 5'11" B.Sc, MBA (USA) IT Manager, Hyd, 20 Lacks P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి-2nd Match: 37 Yrs, 5'11", B.Tech, SWE, Hyd, 65 Lakhs P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను
★రెడ్డి:26 Yrs, 5'4", M.Tech, MS, (USA), SWE, USA, 110K P/A, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:25 Yrs, 5'4", B.E, MBA, Manager, 32 Lakhs P/A, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★కమ్మ:26 Yrs, 5'5", MBBS, MD, Doctor గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★కాపు:25 Yrs, 5'4", B.Tech, SWE Hyd, 70,000/- PM గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★ముదిరాజ్:27 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore, 20 Lacks P/A గల వధువుకు వరుడు కావలెను. 9701960229
★క్షత్రియ:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 40,000 P/M గల వధువుకు USA వరుడు కావలెను. 9248064777
★పద్మశాలి: 26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd,15 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★హిందూ (మాల): 27 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★Cast No Bar:28 Yrs, 5'3", MBA, Sr. Manager, 22 Lakhs P/A, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★యాదవ్ 2nd Match-Caste No Bar: 35 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 24 Lakhs P/A, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

మన ముదిరాజ్ మ్యాట్రిమోని.Com

Bhumaiah
ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ వేదిక మార్చి 31 (ఆదివారం) సీతాఫల్‌మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, సురేష్ థియేటర్ ఎదురుగా, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ నందు నిర్వహించబడును.
రిజిస్ట్రేషన్ ఫీజు: 500/-
Ph: 9985555136/9985555036/9014342767
www.manamudirajmatrimony.com

కళ్యాణ వేదికలు
★ 14-04-2024 బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) Free Registration Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 (9533608887-WhatsApp)
★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

కళ్యాణ వేదికలు
★ GAANSHAM MATRIMONY (Reg). All Castes 1st, 2nd, Late, Diworce & Widow. Free Registration, Tarnaka. Cell: 9390947939

వధువు కావలెను
★ రెడ్డి/లేట్ మ్యారేజ్: 34 Yrs, నెలకు లక్ష రూపాయల ఆదాయం, Hydలో సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ఓన్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్స్/విడో OK కుల, కట్న ప్రసక్తి లేదు. డైరెక్ట్ ఫోన్: 7989079290

ముందు రేవంత్ భాష మార్పించండి

ముఖ్యమంత్రిది దిగజారుడు భాష
తౌలుత ఆయనకు శిక్షణ ఇప్పించండి
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): కేటీఆర్ భాష గురించి మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తొలుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భాష మార్చుకోవాలని చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు. సీఎం అయ్యాక కూడా రేవంత్ తన భాషను మార్చుకోవడం లేదని, అభ్యంతరకర పదాలు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణభవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎంగా ఉండి కూడా రేవంత్ దిగజారుడు భాష మాట్లాడుతున్నారని, తొలుత ఆయన మారితే అందరూ మారే అవకాశం ఉంటుందని అన్నారు. అవసరం అనుకుంటే సీఎంకు భట్టి శిక్షణ తరగతులు కూడా పెట్టించవచ్చని, లేదంటే ఏఐసీసీ నేతల నుంచి అయినా శిక్షణ ఇప్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు గురించి తుక్కుగూడ బహిరంగ సభలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, రైతు భరోసా గురించి సమాధానం చెప్పాలని నిలదీశారు. హామీలు అమలుచేయలేక అప్పులంటూ ముఖం చాటేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు లేకే తమ పార్టీ నుంచి తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం కేసీఆర్ జిల్లాల పర్యటనకు వెళ్తున్నారని తెలిసి సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మోసకారి పార్టీలు

- ఆ పార్టీలకు దిమ్మతిరిగే తీర్పు ఇవ్వాలి
- ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్
- నారాయణఖేడ్‌లో మాజీ స్పీకర్ పోచారం

సంగారెడ్డి, మార్చి 30(నమస్తే తెలంగాణ): ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు పార్లమెంట్ ఎన్నికల్లో దిమ్మతిరిగేలా ప్రజలు తీర్పు చెప్పాలని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా మోసం చేస్తున్నదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 12 హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందని మండిపడ్డారు. హామీలను నిలబెట్టుకోవడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందని అన్నారు. 2 లక్షల రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా, వరికి రూ.500 బోనస్ హామీలు కాంగ్రెస్ నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మోసాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు, రైతులకు అర్థం అవుతున్నట్టు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ పదేండ్లలో ప్రజలకు చేసింది ఏమీలేదని పోచారం విమర్శించారు. జహీరాబాద్‌లో గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికైనా దానంపై అనర్హత వేటువేయాలి

- దానంను తమ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది..
- అనర్హతకు ఇంతకన్నా ఇంకేం ఆధారాలు కావాలి?
- స్పీకర్‌ను ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి తమ అభ్యర్థిగా దానం నాగేందరను ప్రకటించిందని, ఆయన ఆ పార్టీలో చేరాడని చెప్పడానికి ఇంతకన్నా ఇంకేమి ఆధారాలు కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. దానంపై వెంటనే అనర్హత వేటువేయాలని మరోసారి స్పీకర్‌ను కోరారు. తెలంగాణ భవన్‌లో శనివారం కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 18న సభాపతిని కలిసి దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ ఇచ్చామని, 12 రోజులైనా స్పందన లేక అదనపు అఫిడవిట్ సమర్పించేందుకు సభాపతిని కలిసేందుకు వెళ్తే ఎవరూ లేరని చెప్పారు. సభాపతి నిర్ణయం తీసుకొని దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేస్తే దేశం మొత్తం హర్షిస్తుందని అన్నారు. సభాపతి వెంటనే స్పందించాలని, చర్య తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. సభాపతి చర్య తీసుకోకపోతే న్యాయస్థానానికి వెళ్తామని స్పష్టం చేశారు. కడియం శ్రీహరి పార్టీ మారడమంటే నమ్మించి గొంతు కోయడమే అన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కడియం, కేకే తెలంగాణ ద్రోహులు

మేక తోలు కప్పుకున్న తోడేళ్లు
స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మార్పు
చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 30: తమ స్వార్థ రాజకీయాల కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు రంగులు మార్చుతున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా వారి తీరు ఉన్నదని, దమ్ముంటే తమ పదవులకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలిచి చూపాలని డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్‌లోని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సుంకె మాట్లాడుతూ.. కడియం, కేకేపై తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోశారు. ఏ పదవీ లేకుండా ఇంట్లో ఉన్న కడియంను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దగ్గరకు తీసి ఉపముఖ్యమంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యేగా అవకాశమిచ్చి ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని, కేశవరావును కాంగ్రెస్ ఛీకొడితే కేసీఆర్ అక్కున చేర్చుకుని పార్టీ సెక్రటరీ జనరల్‌గా, రాజ్యసభ సభ్యుడిగా అవకాశమిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారం కోసం తిరిగి కాంగ్రెస్ పంచన చేరుతున్న వీళ్లు మేక తోలు కప్పుకొన్న తోడేళ్లని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో చావుదెబ్బ తిని చరిత్ర హీనులుగా మారుతారని జోస్యం చెప్పారు. వీరిని చూసి ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కరువవడంతోనే బీఆర్ఎస్ నాయకులను లాక్కుంటున్నారని విమర్శించారు. 'గుంపు మేస్త్రీ.. ఇక నీ పని ఖతమే'నంటూ సీఎం రేవంత్‌ను ఉద్దేశించి కడియం చేసిన వ్యాఖ్యలు మరిచి.. కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడంపై విస్మయం వ్యక్తం చేశారు.

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మారపాక రవి

కడియంను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దు

- రాజకీయ లబ్ధి కోసమే శ్రీహరి పార్టీ మార్పు
- అన్ని అవకాశాలిచ్చిన బీఆర్ఎస్‌కు వెన్నుపోటు
- వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల వెల్లడి

న్యూస్‌నెట్‌వర్క్, మార్చి 30 (నమస్తేతెలంగాణ): బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దని ఆ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో శనివారం వారు మీడియా సమావేశాలు నిర్వహించి.. కడియం శ్రీహరి కాంగ్రెస్‌లోకి రావడంపై అభ్యంతరం తెలిపారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ.. కడియం గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేశారని, తెలంగాణలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లోనే కూలిపోతుందని శాపనార్థాలు పెట్టి ఇప్పుడు పార్టీలోకి వస్తే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రమాదంలో పడ్డట్లేనని పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ టికెట్ తన కూతురు కావ్యకు ఇప్పించి అసలైన కాంగ్రెస్ నాయకులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కడియం శ్రీహరి ఒక దళిత ద్రోహి అని, స్టేషన్‌ఘన్‌పూర్ కార్యకర్తలకు అండగా ఉంటున్న సింగాపురం ఇందిరకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరారు. వెన్నుపోటు రాజకీయాలు కడియం శ్రీహరికి వెన్నతోపెట్టిన విద్య అని, అధికార దాహంతోనే ఆయన పార్టీ మారుతున్నారని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకుడు కీసర దిలీప్‌రెడ్డి విమర్శించారు. జనగామ జిల్లా రఘునాథపల్లిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చంద్రరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కడియం శ్రీహరికి డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందని, ఆయన కూతురు కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇచ్చిందని, అయినా.. తన స్వార్థం కోసం బీఆర్ఎస్‌ను వీడుతున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి రావాలనుకుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రావాలని సూచించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్‌లో చేర్చుకునే విషయంలో అధిష్ఠానం పునరాలోచన చేయాలని జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి సూచించారు. కాంగ్రెస్ పార్టీకి తన జీవితంలో ఓటు వేయలేదన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. ఇప్పుడు అదే పార్టీలో చేరేందుకు సిద్ధమవ్వడం సిగ్గుమాలిన పని అని ఆ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రడపాక రాజ్‌కుమార్, సాగరం ఎంపీటీసీ రజిత, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చిట్టిమల్ల కృష్ణమూర్తి, మండల అధికార ప్రతినిధి ముక్తార్ అలీ విమర్శించారు. తన స్వార్థం, సంపాదన కోసమే శ్రీహరి కాంగ్రెస్‌లో చేరుతున్నారని దుయ్యబట్టారు. కడియంను కాంగ్రెస్‌లోకి రానీయొద్దని చిల్పూరు మండల కాంగ్రెస్ ఇన్‌చార్జి తీగల మహేందర్ పేర్కొన్నారు.

కడియంకు టికెట్‌పై డైలమా?

- వరంగల్ లోక్‌సభ టికెట్ మాదిగలకే
- మాదిగ నేతలకు సోనియా హామీ?
- కడియం మాదిగ కాదని, బైండ్ల కులస్థుడని ఫిర్యాదు చేయడంతో మారిన నిర్ణయం

హైదరాబాద్, మార్చి 30(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ వైపు మొగ్గుచూపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి గానీ, ఆయన కూతురు కావ్యకు గానీ వరంగల్ లోక్‌సభ సీటు ఇచ్చే విషయంపై ఆ పార్టీలోనే సందిగ్ధత నెలకొన్నది. తన కుమార్తెకు టికెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందంటూ కడియం చెప్తున్నప్పటికీ ఢిల్లీలో అందుకు భిన్నంగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వరంగల్ సీటు మాదిగ సామాజిక వర్గ నేతకే ఇస్తామని కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పలువురు మాదిగ నేతలకు హామీ ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. కడియం కుటుంబానికి టికెట్ ఇవ్వబోమని స్పష్టం చేసినట్టు విశ్వనీయవర్గాల సమాచారం. ఈ పరిణామం వెనుకు ఢిల్లీలో పెద్ద తతంగమే జరిగినట్టు తెలిసింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వడం లేదంటూ రెండు, మూడు రోజులుగా పలువురు మాదిగ సామాజికవర్గ నేతలు ఢిల్లీలో ఆ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ విషయం తెలిసిన సోనియాగాంధీ వారిని పిలిపించుకోగా, అదే విషయాన్ని వారు ఆమె దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. రాష్ట్రంలోని మూడు ఎస్సీ స్థానాల్లో ఇప్పటికే నాగర్‌కర్నూల్, పెద్దపల్లి టికెట్లను మాల సామాజిక వర్గానికే కేటాయించారని, వరంగల్ స్థానాన్ని మాదిగలకు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారని ఆమెకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. దీంతో వరంగల్ టికెట్ మాదిగ నేతకే ఇస్తామని సోనియా వారికి హామీ ఇచ్చారని సమాచారం. దీంతో శ్రీహరి, కావ్య భవితవ్యం ప్రశ్నార్థకం కానున్నది.

సమావేశంలో ఎస్సీ ఉప కులాల పోరాట సమితి నేతలు

పెద్దపల్లి, వరంగల్ ఎంపీ స్థానాలు మాకే ఇవ్వాలి

ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి డిమాండ్

హైదరాబాద్, మార్చి30 (నమస్తే తెలంగాణ) : పెద్దపల్లి, వరంగల్ ఎంపీ స్థానాలను తమకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ సమితి ఎస్సీ జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 63 లక్షల దళిత జనాభా ఉంటే అందులో మాదిగలు 25 లక్షలు, మాలలు 17 లక్షలు ఉండగా, మిగతా ఉపకులాల 22లక్షలని వెల్లడించారు. ఇప్పటివరకు పదవులన్నీ మాల, మాదిగలే అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ పరిధిలో మాల, మాదిగల కంటే ఎస్సీ ఉపకులాలదే మెజారిటీ జనాభాని, ఆ రెండు స్థానాలను ఉపకులాలకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు స్పష్టమైన హామీ ఇస్తేనే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తామని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు.